ప్రజాశక్తి

ఆదివారం 7 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు





ఎన్నికల బదిలీలకు రంగం సిద్ధం

- మూడేళ్ల నిబంధనపై కసరత్తు
- సొంత జిల్లాలవారికి తప్పని స్థాన చలనం
- మండల స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు వర్తింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల బదిలీ అనివార్యంగా మారింది. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో మూడేళ్లకు మించి పనిచేసిన వారు, సొంత జిల్లాకు చెందినవారికి బదిలీ తప్పదని ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈమేరకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాల మేరకు బదిలీ అయ్యే అధికారుల జాబితాలను రూపొందించేపనిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించారు. మండల స్థాయిలో తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఎస్ఐ,సిఐలు ఎక్కువమంది సొంత జిల్లా వారు ఉండటం వల్ల వీరిందరికి జోనల్ పరిధిలోని ప్రకాశం,నెల్లూరు జిల్లాలకు తాత్కాలిక బదిలీపై వెళ్లాల్సి ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటికే పోలీసు శాఖలో రెండేళ్ల దాటిన వారు చాలామంది నెల్లూరు,ప్రకాశం జిల్లాలకు వెళ్లారు. సిఐలు ఎక్కువ మంది ఇటీవల బదిలీ అయ్యారు. ప్రస్తుతం మూడేళ్ల దాటిన అధికారులు జిల్లా స్థాయిలో ఐదారు గురువరకు ఉన్నారు. అలాగే సొంత జిల్లాకు చెందిన అధికారులు కూడా మరో నలుగురు ఉన్నారని సమాచారం. మండల స్థాయిలో ఎక్కువ మంది అధికారులకు బదిలీ జరగనుంది. ఉమ్మడి జిల్లాలో 36 మంది తహశీల్దార్లు స్థానికంగా గుంటూరు జిల్లాకు చెందినవారు ఉన్నారు. అలాగే మూడేళ్లు జిల్లాలో పనిచేస్తున్న వారు మరో 13 మంది ఉన్నారు. అలాగే ఎంపిడీవోలు, ఎస్ఐలు,సిఐలు కూడా దాదాపుగా జిల్లాకు చెందిన వారు కన్నా 3 ఏళ్లకు పైగా ఎక్కువ మంది పనిచేస్తున్నారు. డిప్యూటీ కలెక్టర్లు, డిఎస్‌పి స్థాయిలో సొంత జిల్లావారు లేకపోయినా మూడేళ్లుగా పని చేస్తున్నవారు ఉన్నారు. కొన్ని నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారుల పోస్టులు ఇంకా భర్తీ కాలేదు. ఇందుకు సంబంధించి త్వరలో ఉత్తర్వులు వస్తాయని భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూలు వచ్చేలోగా బదిలీల ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉంది. సంక్రాంతితరువాత ఇందుకు సంబంధి ంచిన ఉత్తర్వులు వచ్చే అవకాశంఉంది. ఈనెల 22 వరకు ఓటర్ల జాబితాల మార్పులు, చేర్పులు జరుగు తుండటం వల్ల ఈనెలాఖరు నుంచి వచ్చేనెల మొదటి వారంలో బదిలీ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.

ఎస్‌పికి త్వరలో స్థాన చలనం?

జిల్లాల పునర్విభజన నేపథ్యంలో 2022 ఏప్రిల్ నుంచి జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ పనిచేస్తున్నారు. అంతకు ముందు కొంత కాలం ఎస్ఈబిలో అదనపు ఎస్‌పిగా, తరువాత గుంటూరు అర్బన్ ఎస్‌పిగా పనిచేశారు. మొత్తంగా ఆయన సర్వీసుమూడేళ్ల దాటడంతో బదిలీ అనివార్యంగా మారింది. త్వరలో జరిగే బదిలీల్లో ఆయన పేరు ఉండవచ్చునని భావిస్తున్నారు. సివిల్ సర్వీసుకు సంబంధించి మిగతా అధికారులంతా దాదాపుగా రెండేళ్ల లోపు ఉన్న వారు ఎక్కువ మంది ఉన్నారు. వివాదరహితుడుగా పనిచేసిన ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ మరో జిల్లాకు బదిలీ కానున్నట్టు సమాచారం.



గుంటూరులో మానవ హారంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు

అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం ఫాసిస్టు చర్య

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్

ప్రజాశక్తి-గుంటూరు : అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగిం చటం నియంతలు, ఫాసిస్టులు చేసే చర్య అని, ప్రజలపై, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వారు చేసే పని అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ విమర్శించారు. అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఒను రద్దు చేయాలని కోరుతూ శనివారం స్థానిక బ్రాడీపేటలోని సంఘ కార్యాలయం నుండి శంకర్ విలాస్ సెంటర్ వరకూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి, జిఒ కాపీలను దగ్ధం చేశారన్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ తక్షణమే అంగన్‌వాడీలకు బేషరుతగా క్షమాపణ చెప్పి, జిఒ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1975లో ఎస్మా జీఒ తెచ్చారని, అప్పుడు జిఒ తెచ్చిన ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. ప్రజల్ని నమ్మకుండా మోడీని నమ్మి ఎస్మా ప్రయోగిస్తు న్నారన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ఓడిపోవటం ఖాయమన్నారు. కెసిఆర్ కూడా జగన్‌లాగే విర్రవీగాడని, ఇప్పుడు ఇంటి దగ్గర ఉన్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రం జగన్మోహన్‌రెడ్డి జాగీరు కాదని, నియంతృ త్వానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యం కోసం, హక్కుల కోసం పోరాడిన రాష్ట్రమని అన్నారు. అంగన్‌వాడీల పోరాటమే కాదని, ప్రజల పోరాటమని, ప్రజల కోసం జరుగుతున్న పోరాటం అన్నారు. తక్షణమే అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, నాయకులు లోకనాదం, ఈమని అప్పారావు, వి.శివనాగరాణి, జెట్టి బాలరాజు పాల్గొన్నారు.



నరసరావుపేటలో జీవో కాపీలు దహనం చేస్తున్న అంగన్వాడీలు

సంక్రాంతికి 135 ఆర్టీసి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-గుంటూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా చెన్నై, తిరుపతి, బెంగుళూరు, హైదరాబాద్ నుండి గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ఈనెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకూ, అలాగే పండుగ ముగిసిన తర్వాత 16వ తేదీ నుండి 18వ తేదీ వరకూ తిరుగు ప్రయాణానికి ప్రత్యేక బస్సులు నడుతున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.రవికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఛార్జీలతోనే ఈ ప్రత్యేక బస్సుల్లో ప్రయాణించొచ్చన్నారు. 135 సర్వీసులు నడుతున్నట్లు చెప్పారు. పండుగ ముగిసిన తర్వాత జిల్లాలోని వివిధ బస్ స్టేషన్ల నుండి హైదరాబాద్, చెన్నై, తిరుపతి, బెంగుళూరు, విశాఖ పట్నంకు ప్రత్యేక బస్సులు నడుతున్నట్లు చెప్పారు. వీటికి ముందుస్తు రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు. రాను, పోనూ టిక్కెట్ రిజర్వేషన్ చేయించుకున్న వారికి 10శాతం రాయితీ ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, వేదికపైన విజయరావు, బి వెంకట్ తదితరులు

సాగును విస్మరించడం తగదు

- నిరుపేదలకు భూపంపిణీ జరగాలి
- రైతులకు తగిన ఆర్థిక తోడ్పాటు ఉండాలి
- వ్యవసాయరంగం సంక్షోభంపై సదస్సులో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యవసాయ రంగంకు ఉన్న ప్రాధాన్య తను పాలకులు విస్మరించడం తగదని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయరంగం సంక్షోభం, వ్యవసాయకార్మికులపై ప్రభావం, భూ సమస్య, దాని ప్రాధాన్యత అనే అంశంపై రాష్ట్ర సదస్సు శనివారం సిపిఎం జిల్లా కార్యా లయంలో జరిగింది. సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు ఎ.విజయరాఘవన్ కీలక ఉప న్యాసం చేశారు. లక్ష్మణరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పెట్టుబడి పెరగడం, ఆదాయం తగ్గడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. అగ్రకులాల వారు క్రమంగా వ్యవసాయం వైపునుంచి తప్పుకుంటు న్నారని, బిసిలు, ఎస్‌సి,ఎస్‌టిలు సేద్యం చేస్తున్నారని కౌలు రైతులకు తగిన ఆర్థిక తోడ్పాటు అందించి వ్యవసాయ రంగాన్ని నిలబెట్టాల న్నారు. లేదంటే భవిష్యత్తులో ఆహార ఉత్పత్తులకుకూడా కొరత ▶ 2లో

రూ.231 కోట్ల పురుగు మందులు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

వ్యవసాయ శాఖ అర్బన్ అధికారులు శనివారం ఆర్ అగ్రహారంలోని ఎం/ఎస్ ప్లాంటిక్స్ అగ్రి ఇండియా ప్రైవేటు లిమిటెడ్ పురుగుల మందుల గోడౌన్‌లో తనిఖీలు నిర్వహించారు.నిబంధనలు ఉల్లంఘిం చినందున దాదాపు రూ.2.31 కోట్ల విలువైన పురుమందులు సీజ్ చేశారు. ఆన్‌లైన్ ద్వారా రైతులకు మాత్రమే విక్రయించాల్సి ఉండగా, డీలర్లరకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. స్టాక్ రిజిస్టర్ సరిగా నిర్వహించకపోవటం, గోడౌన్ రెంటల్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసుకోకపోవటం, అనుమతించిన డీలర్ వద్ద పురుగు మందులను కొనుగోలు చేయకుండా అనుమతి లేని డీలర్ల వద్ద కొనుగోలు చేయటం, స్టాక్ రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించకపోవటం వంటి ఉల్లంఘనలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, అర్బన్ వ్యవసాయాధి కారులు బి.కిషోర్, బి.అంజిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం రామారావు

బిజెపి ఓటమితోనే దేశానికి రక్ష

- రౌండ్‌టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు
- 12న విజయవాడలో రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

మోడీ హఠావో.. దేశ్‌కి బచావో నినాదంతో ఈనెల 12న విజయవాడ, సిద్ధార్థ ఆడిటోరి యంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపియం, సిపిఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం బ్రాడీపేటలోని యుటిఎఫ్ సమావేశ మందిర ంలో భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో మోడీ విధానాలపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. వామపక్షాలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా తీరని అన్యాయం చేసిన బిజెపిని, వారికి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. రామారావు మాట్లా డుతూ పాశం రామారావు మాట్లాడుతూ బిజెపి పాలనలో లౌకిక భావజాలం, రాజ్యాగ విలు వలు తుంగలో తొక్కారన్నారు. ఒక మతానికి చెందిన గుడి నిర్మాణానికి ప్రభుత్వం తలకెత్తు కోవటం గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదని, ఈ విధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధ మన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ రాష్ట్ర పరిధిలోని అంశాలపైనా కేంద్రమే చట్టాలు చేస్తుందన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం ▶ 2లో



కలెక్టర్‌కు బొకే అందచేస్తున్న డిఎంహెచ్‌ఒ

నూతన డిఎంఅండ్‌హెచ్‌ఓగా డాక్టర్ విజయలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ కె.విజయలక్ష్మి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, డాక్టర్ సిహెచ్.రత్న మన్మోహన్, ఇతర అధికారులు పాల్గొని నూతన డిఎంఅండ్‌హెచ్‌ఒకు శుభాకాంక్షలు తెలిపారు.

డిఎంహెచ్‌ఒకు ఎపిజిఇఎ నాయకులు శుభాకాంక్షలు

నూతనంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ విజయలక్ష్మిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం కలిసి పూలబొకే అందచేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. టిబి నియంత్రణ కేంద్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలు సకాలంలో జమకాకపోవటం, అర్బన్ హెల్త్ సెంటర్లలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల సమస్యలను డిఎంహెచ్‌ఒ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా, జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు, రవికుమార్, కోటా సాహెబ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై ఎస్మా సరికాదు : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటంపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించటం న్యాయం కాదని, తక్షణమే ఎస్మా ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్వులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారా పరిష్కరించాలని, ఉద్యమాలను అణచివేయాలని చూడటం సరికాదన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ వంటివి గొంతెమ్మ కోర్కెలు కాదన్నారు. తక్షణమే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు.



యువత ఉద్యోగకల్పనలో ప్రభుత్వం విఫలం

గంజాయిని ప్రోత్సహిస్తున్న జగన్ సర్కార్ : నాగబాబు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

యువతకు ఉద్యోగ కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని, గంజాయిని ప్రోత్సహించి యువతను నిర్వీర్యం చేస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు తెలిపారు. శనివారం తెనాలి జనసేన కార్యాల యంలో ఆపార్టీ విస్తృత సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల్లో అవలంబించాల్సిన విధివిధానాలు, వ్యూహాలపై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఓడించాలని జనసైనికులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. యువతను మేల్కొలపడానికి జనసేన నేత పవన్ కళ్యాణ్ తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు పాలక ప్రభుత్వాలు అందించకపోతే ఎవరు అందిస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు తమ ప్రభుత్వమే సష్టించినట్లు ప్రగల్బాలు పలుకుతున్న నాయకుల తీరును దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో 24 లక్షల మంది వలసలు వెళ్లారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పడానికి ఈ లెక్కలే నిదర్శనమన్నారు. గంజాయిని ప్రోత్సహించి యువతను నిర్వీర్యం చేశారన్నారని పేర్కొన్నారు. సామాన్యుడిని కష్టపెట్టిన ఏ పార్టీ గెలిచిన పాపాన పోలేదన్నారు. ప్రజల ఉన్నతికి వ్యూహాలు రచించి యువతకోసం ఆలోచించే పవన్ కళ్యాణ్ ను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, కాన్ఫిక్ట్ మేనేజ్ మెంట్ కన్వీనర్ వేమూరి అజయ్ కుమార్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



గుంటూరులో ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు



నరసరావుపేటలో మాట్లాడుతున్న ఎస్సి,ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అగస్టిన్

విద్యాశాఖలో విలీనం చేయాలి

18వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా 18వ రోజు గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించారు. దారిలో వెళుతున్న ప్రజలకు కోర్కెల పత్రాలు, పువులు ఇచ్చి సిఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరం నుండి జిల్లా కోర్టు వరకూ తిరిగి సమ్మె శిబిరం వరకూ ఈ ప్రదర్శన చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి హామీ ప్రకారం సమగ్రశిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకూ సమ్మె కొనసాగుతుందని సమగ్ర శిక్ష గుంటూరు జిల్లా జెఎసి నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సమగ్రశిక్షా ఉద్యోగుల జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, అబ్దుల్ రెహమాన్, మహిళా కార్యదర్శులు శివపార్వతి, శ్రీదేవి,రాధా, కోశాధికారి కె.కిరణ్ కుమార్ తదితరులు ప్రసంగించారు. నాలుగున్నరేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు చేయలేదని, వేతనాలు పెంచలేదన్నారు. పెరిగిన ధరలతో ఉద్యోగుల కుటుంబాలు జవించటం కష్టంగా మారిందన్నారు. మినిమం టైమ్ స్కెల్ అమలు చేస్తానని ఆశలు పెట్టి నేటికీ అమలు చేయకుండా మోసం చేశారన్నారు. సమస్యలు పరిష్కరించకుండా పోరాటం విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతి,సుభాని, సుజీత్, వినోద్, అరుణ్, గౌరి, శ్రీదేవి, మాధురి, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని వారి సమ్మె పట్ల సానుకూలంగా వ్యవహరించి డిమాండ్లను నెరవేర్చాల్సింది పోయి బెదిరింపులకు దిగుతుందని విధుల్లో చేరకపోతే తొలగిస్తామంటూ ఇప్పటికే అధికారుల ద్వారా అనేక రకాల సందేశాలు పంపించి తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతుందని ప్రభుత్వం ఇటువంటి చర్యలు మానుకోకపోతే రానున్న ఎన్నికల్లో ఉద్యోగులంతా ఏకమై సరైన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని ఎపి రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు పేర్కొన్నారు. స్థానిక ఏంజెల్ టాకీస్ వద్ద ధర్నా చౌక్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 16 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల పట్ల కూడా ప్రభుత్వం ఇదే రకంగా బెదిరింపులకు పాల్పడుతుందని సమ్మె చేస్తున్న వారి సమస్యలు ఏంటో తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాల్సిన ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల సమయంలో కూడా ఆ దిశగా ఆలోచన చేయకుండా మొండికేస్తుందని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిహెచ్ అగస్టిన్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ఎస్ఎస్ఎల పాత్ర కీలకమని అయినప్పటికీ తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎస్ ఎ లో వివిధ కేటగిరీలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరిని రెగ్యులర్ చేయాలని అంతవరకు మినిమం టైమ్ స్కెల్ సహా హెచ్ఆర్ఏ డిఏ వర్తింపజేయాలన్న ఉద్యోగుల డిమాండ్లలో న్యాయం ఉందన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సత్తెనపల్లి మండల అధ్యక్షులు కె. ప్రేమ్ కుమార్,కె ఏడుకొండలు, పల్నాడు జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పి రామకష్ణ, పి సాంబశివరావు, అంజిరెడ్డి, వెంకట్, శ్రీకాంత్, సత్తార్, అర్చన, కాంచన, రజిని, మంజూష, వై సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఎంజగన్ మాటలు నీటిమూటలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సిఎం జగన్ మాటలన్నీ నీటిమూటలేనని జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సి, ఖాళీ పోస్టులు భర్తీ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన గురించి పట్టించుకోవడంలేదని శనివారం జిల్లా తెలుగుయువత కార్యకర్తలు లాడ్జి సెంటర్‌లో వినూత్నంగా నిరసన తెలిపారు. జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సి, ఖాళీ పోస్టులు భర్తీ, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన పైన రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని భారీగా పెంచారన్నారని తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆరోపించారు. జగన్ మాటలు అయిన నీటి మూటలను తిరిగి ఇచ్చేస్తున్నామని నీటి మూటలను పగలగొట్టారు. సి ఎం డౌన్ డౌన్ నినాదాలు చేశారు. ఉపాధి ఉద్యోగ అవకాలు లేక గత మూడు నాలుగేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి చెప్పారన్నారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనులలో కాంట్రాక్టులు ఇస్తామన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులు ఇచ్చారు ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారోచెప్పాలన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు, జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధులు సింగు గోపి, షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్సులు మన్నెం శ్రీనివాస్, కార్యదర్సులు వేమా విజయ్ కాంత్, పఠాన్ అథావుల్లా ఖాన్, మాచవరపు దాసు తదితరులుపాల్గొన్నారు

సాగును విస్మరించడం తగదు

(మొదటిపేజీ తరువాయి)

వస్తుందన్నారు. పారిశ్రామిక వేత్తలకు వందలాది ఎకారలు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం భూమి లేని నిరుపేదలకు భూములు ఇవ్వడం లేదన్నారు. పారిశ్రామిక వేత్తలు రుణాలు ఎగ్గొట్టినా పట్టించుకోరన్నారు. వారికి ఇచ్చిన భూముల్లో పరిశ్రమలు పెట్టకపోయినా ప్రభుత్వం మాట్లాడడం లేదన్నారు. కానీ రైతులు,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు మాత్రం తగిన తోడ్పాటు ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయ కార్మికులు కూడా కౌలు రైతులుగా కొన్ని ప్రాంతాలలోఉన్నారని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నరేంద్రమోడీ ప్రభుత్వం నీరు గారుస్తుందన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో రూ.90 వేలు కోట్ల కేటాయించగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు.రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపిని, నరేంద్ర మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ హరిత విప్లవం వచ్చిన తరువాత నీటి వనరుల బట్టి భూముల పునర్విభజన జరగాల్సి ఉండగా ఈవిధంగా ప్రభుత్వం చేయడం లేదన్నారు. వనరులన్నీ కొన్ని కుటుంబాల చేతుల్లో ఉండిపోయాయని వీటిని అందరికి సమంగా దక్కెలా చూడాలన్నారు. కోనేరు రంగారావు సిఫార్సుల మేరకు భూ పంపిణీ జరగాలన్నారు. ప్రతి కుటుంబానికి ఎకరం నుంచి రెండు ఎకరాల భూమి ఉండాలన్నారు. దేశంలోనిత్యావసర వస్తువలు ధరలు 114 శాతం పెరగ్గావేతనాలుమూడునాలుగు శాతం మాత్రమే ఎరుగుతున్నాయన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ వంకాయలపాటి శివనాగరాణి, గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ప్రసంగిం చారు.



జెండా ఆవిష్కరిస్తున్న దడాల సుబ్బారావు

బిజెపి ఓటమితోనే దేశానికి రక్ష

(మొదటిపేజీ తరువాయి)

నిధులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా బిజెపి మోసం చేసిందన్నారు. రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందన్నారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికతత్వం చాయలే మిగలవన్నారు. అంబాని, అదాని, గుజరాత్ వ్యాపారులు విస్రృంఖులంగా రెచ్చిపోయి దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. మోడీని గద్దె దింపటానికి దేశంలో అన్ని వర్గాల ప్రజలూ పోరాడుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎన్ని వర్గాలూ ఏకం అయి బిజెపిని ఇంటికి సాగనంపాలన్నారు.సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు యు.గనిరాజు మాట్లాడుతూ ఒకప్పుడు ప్రైవేటు సంస్థలను జాతీయం చేస్తే ఇప్పుడు ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ల పరం చేస్తున్నారని, దేశ పరిరక్షణకు లౌకికి, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలన్నారు. సిపిఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు మన్నవ హరిప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు, బిజెపి ఓటమికి కలిసొచ్చే పార్టీలన్నీ ఏకం కావాలన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వేల్పూరి నరసింహారావు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారని, హక్కులు అడిగిన వారిని జైళ్లకు పంపిస్తున్నారన్నారు. సిపిఐ(ఎంఎల్) నాయకులు యు.నాగేశ్వరరావు మాట్లాడుతూ త్యాగాలతో సాధించుకున్న హక్కులను హరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నగర అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ బిజెపి దేశాన్ని వందేళ్ల వెనక్కి తీసుకెళ్లిందన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.యస్.ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని గనులు, సముద్రతీర ప్రాంతాలు, అడవులు, సహజ వనరులన్నింటిని కేంద్రం కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతూ పేదలకు మొండి చేయి చూపుతుందన్నారు. లౌకిక దేశంలో మైనార్టీలపై దాడులు చేస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని, మతోన్మాద బి.జె.పికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, వి.సి.కె పార్టీ జిల్లా నాయకులు జయసుధ, వివిధ ప్రజాసంఘాల నాయకులు తాడికొండ నరసింహారావు, అక్బర్, ఎస్.కె.భాషా, మల్లిఖార్జునరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, కాంగ్రెస్ లీగల్ సెల్ అద్యక్షులు యన్నం సుధీర్‌బాబు, అంబేత్కర్ పూలే ఆలోచనా వేదిక నాయకులు విల్సన్, వీధివ్యాపారుల సంఘం అధ్యక్షులు తన్నీరు సాంబయ్య, బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు, పౌరహక్కుల సంఘం నాయకులు నరసింహారావు పాల్గొన్నారు.

రక్తపరీక్షల నివేదికలను వెంటనే ఇవ్వండి

సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో రక్త పరీక్ష ఫలితాలను వెంటనే రోగులకు అందించే విధంగా శ్రద్ధ పెట్టాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఆసుపత్రి శుశ్రుత హాలు లో ల్యాబ్ విభాగాధిపతులు, సిబ్బంది తో ఆయన సమీక్ష చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి లో నిన్నటివరకు ప్రైవేట్ ల్యాబ్ ల దందా కొనసాగిందని దానివల్ల పేద రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన చెప్పారు. గత అయిదారు నెలల నుంచి ఈ మాఫియా ను అరికట్టగలిగామని అయన చెప్పారు. ఆసుపత్రి రక్త పరీక్షలు ఉచితంగా జరుగుతున్నాయని రోగులకు సమాచారం అందించాలని అయన అన్నారు. ఆసుపత్రి లో సూపర్ స్పెషలిటీ సేవలు అందుతున్నాయని ప్రతి రోగి కి రక్త పరీక్ష లు చేయడం తప్పనిసరి ఆయన చెప్పారు. రక్త పరీక్ష ఫలితాలు వెంటనే వైద్యులకు అందించాలని ఆయన చెప్పారు. ఆసువత్రి లో రోగులకు ఆధునికంగా వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన చెప్పారు. రక్త పరీక్షలు అవసరం కోసం ల్యాబ్ ల చుట్టూ తిరుగుతుంటారని వారికేమో రక్త పరీక్షల ఫలితాలు వస్తే రోగులు ప్రాణాలతో బయట పడతారని ఆశ ఉంటుందని ఆయన చెప్పారు. రక్త పరీక్ష ఫలితాలు కోసం రోగుల సహాయకులు పరుగులు పెడుతుంటారని మనకు మాత్రం ఏదో సింపుల్ గా ఉంటుందని భావిస్తామని అయన అన్నారు. రోగులకు 24 గంటల పాటు ల్యాబ్ లు అందుబాటు లో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. క్యాజువాల్టీ వద్ద కూడా నిరంతరం ల్యాబ్ లు పని చేసే విధంగా చూడాలని అయన సూచించారు. ఈ కార్యక్రమాలో బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ నవనీత లక్ష్మి, మైక్రో బయాలజీ పొఫెసర్ డాక్టర్ జయలక్ష్మి, పెథాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఉమా ప్రసాద్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

రూ.5 లక్షల వస్తువులు అందచేత

నాల్గో తరగతి ఉద్యోగులు, నర్సింగ్ సిబ్బంది, వైద్యులు కలిసి వేర్వేరుగా ఆసుపత్రి అభివద్ధి కోసం రూ. 5 లక్షల లక్షల విలువ గల పలు వస్తువులను అందచేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం సూపరింటెండెంట్ ఛాంబర్ లో నూతన సంవత్సరం సందర్భంగా పలువురు దాతలు అందచేసిన వివిధ వస్తువులను ఆయా విభాగాలకు పంపించారు. ఆసుపత్రి కి ఆరు నెలల వరకు ఉపయోగపడే స్టేషనరీ ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. నగరం లోని ఉదయ్ ఆసుపత్రి అధిపతి బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన లక్షా 80 వేల విలువగల పరికరాలను అందచేసినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా జూనియర్ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, జనరిక్ మందుల షాపు నిర్వాహకులు ముందుకు వచ్చి అధిక మొత్తం లో పరికరాలను అందచేశారని అయన చెప్పారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ యమ ఓ డాక్టర్ సతీష్ కుమార్, , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ రోజని పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి

పోలీసు శాఖకు ద్విచక్ర వాహనాలు వితరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు గాను పల్నాడు జిల్లా పోలీసు శాఖకు హీరో మోటో కార్పొరేషన్ లిమిటెడ్ రూ 3 లక్షల విలువైన 3 హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా వాహనాలను పరిశీలించిన ఎస్పీ మాట్లాడుతూ కార్పరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా హీరో మోటో కార్పొరేషన్ అందజేసిన ద్విచక్ర వాహనాలను సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. కంపెనీ ప్రతినిధులకు కతజ్ఞతలు తెలిపారు. ఇదే కంపెనీ గత ఏడాది ఫిబ్రవరి నెలలో 20 హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాలను పల్నాడు జిల్లాకు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ డి రామచంద్ర రాజు,ఎంటి ఆర్ఐ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.69 లక్షలతో నూతన కార్యాలయానికి శంకుస్థాపన



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభు త్వం కట్టుబడి ఉందని, ఆరోగ్యశ్రీ పథ కాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్యానికి శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లింగంగుంట ఎస్పీ వారి కార్యాలయం ఎదురు ఔషధ తనిఖీ అధి కారి వారి నూతన కార్యాలయానికి శనివారం శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రజనికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ లు ఘణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్నాడు జిల్లాగా నరసరావుపేట ఏర్పడ్డాక ప్రభుత్వ పరంగా మొట్టమొదటి గవర్నమెంట్ ఆఫీస్ భవనం తగ్గి ఇన్స్పెక్టర్ కార్యా లయం అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఔషధ నియంత్రణ పరి పాలన వారికి సంబంధించి కార్యాలయ భవనాల నిమిత్తం నిధులు మంజూరు చేశారని అందులో భాగంగా గత ఏడాది 12 భవనాలకు ప్రారంభోత్సవం చేసామని చెప్పారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పడిన అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు నూతనంగా నిర్మించడం జరుగుతుందని రూ.69 లక్షల నిధులతో అధునాతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు.మెడికల్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. సాధ్యమైనంత త్వరలో వారి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఉమ్మడి జిల్లా మెడికల్ అధికారులు మరియు ఏపీ ఎం ఎస్ ఐ డి సి కన్స్ట్రక్షన్ ఎస్పీ, డిఈ, ఈఈ, ఏడి మరియు ఉమ్మడి గుంటూరు/పల్నాడు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్లు, పలువురు వైద్య అధికారులు, ఆర్డీవో, తహసిల్దార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు గుంటూరు జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కెపి రంగారావు మరియు అసోసియేషన్ సభ్యులు, పల్నాడు జిల్లా హెూల్సేల్ అండ్ రిటైల్ మెడికల్ షాప్ సభ్యులు పాల్గొన్నారు.

నవోదయ కాలనీలో దొంగల హల్‌చల్

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లిలో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. సీఎం క్యాంపు కార్యాలయానికి సమీపంలో శనివారం భారీ చోరీ జరిగింది. నవోదయ కాలనీలోని ఒక విల్లాలో భారీ చోరీ జరగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఓ విల్లాలో 40 సవర బంగారంతో పాటురూ రూ.2 లక్షల నగదు అపహరణకు గురయ్యాయి. సిఎం ఇంటికి అతి దగ్గరలో ఉన్న నవోదయ కాలనీలో గతంలోనూ అనేక దొంగతనాలు చోటుచేసుకున్నాయి. హైసెన్సిటివ్ జోన్ కావడంతో నిఘా వ్యవస్థ లోపాలు మరొక సారి బయటపడ్డాయి. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు : మంత్రి రజనీ

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగున్నర ఏళ్లలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని మంత్రి విడదల రజనీ అన్నారు. 20 వ డివిజన్‌లో శనివారం ఆమె పర్యటించారు. సంపత్ నగర్ ప్రధానరహదారి నుంచి అయ్యప్పస్వామి గుడి వరకు పాదయాత్ర కొనసాగింది. సంపత్‌నగర్‌లోని అన్ని వీధులుతిరిగారు. రామాలయం మీదుగా నంబూరు సుబాని కాలనీ వరకు నడిచారు. ఆయా వీధుల్లోని ఇంటింటికీ మంత్రితోపాటు పార్టీ నాయకులంతా వెళ్లారు. అందరినీ పలకరించారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ చంద్రబాబుపాలనలో చీకటి రోజులను రాష్ట్ర ప్రజలు చవిచూశారని తెలిపారు. ఇప్పుడు ప్రతి కుటుంబానికి ఏ ఆపద వచ్చినా, ఏ అవసరం వచ్చినా సంక్షేమ పథకాల రూపంలో జగన్ ఆర్థిక భరోసా ఇస్తున్నారని పేర్కొన్నారు. నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఏకంగా రూ.5 లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని జగనన్న రాష్ట్ర ప్రజలకు అందించారని పేర్కొన్నారు. వైద్యం, విద్య రంగాల్లో పూర్తిస్థాయిలో సంస్కరణలు తీసుకొచ్చి అత్యద్భుత పాలన అందించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గుంటూరు పూర్తి స్థాయిలో నిర్లక్ష్యానికి గురైందని మంత్రి విడదల రజిని విమర్శించారు. నగరంలోని అన్ని



వీధులను తవ్వి వదిలేశారని పేర్కొన్నారు. రోడ్లు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. గుంటూరు నగరాన్ని గత పాలకులు సర్వనాశనం చేస్తే.. మేం అభివద్ధి చేస్తూ వస్తున్నామని తెలిపారు. రామనామక్షేత్రం ప్రధాన రహదారి వెడల్పు దశాబ్దాలుగా ఎవరికీ సాధ్యం కాలేదని, జగన్ ప్రభుత్వం ఇది చేసి చూపించిందని చెప్పారు. నగరంలో రోడ్లన్ని కొత్తగా నిర్మిస్తూ వస్తున్నామన్నారు. శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి మనోహర్ నాయుడు తదితరులు మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ డివిజన్ అధ్యక్షులు ఖాజా మొహిద్దీన్, శ్యాంశేఖర్ శర్మ, పాల్గొన్నారు.




ఎమ్మెల్యే తీరు మార్చుకోవాలి

అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులను నోటికి వచ్చినట్లుగా దుర్భాషలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నియోజకవర్గ అఖిలపక్ష రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల సమావేశం పేర్కొంది. శనివారం స్థానిక శివయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష ప్రజాసంఘాల సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, జనసేన జిల్లా నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, టిడిపి జిల్లా నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, పల్లె మీసాల దాసయ్య, పటాన్ అయూబ్ ఖాన్, పీవీ సురేష్, సిపిఐ రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు, సిపిఎం నాయకులు అంగలకుదురు ఆంజనేయులు, సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ జి. ఫిరోజ్, ఎంఐఎం నాయకులు షేక్ బాజీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్న, మాల మహానాడు దుగ్గెపోగు విజయ్ తదితర నేతలు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రతిపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకులపై నోరు పారేసుకుంటూ దుర్భాషలాడుతున్నారని విమర్శించారు. ఆయన చేసే అభివృద్ధి పనుల్లో ఎవరు అడ్డం వచ్చారో ఏ భవనాలు, కట్టడాలకు అడ్డుపడ్డారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభ్యంతరాలు ఉన్న రజకులు కోర్టుకు వెళ్లారని ఇంకా అభ్యంతరాలు ఉన్న అనేకమందికి చట్టప్రకారం కోర్టుకు వెళ్లే హక్కు ఉన్నదని దానికి ప్రతిపక్షాలను దూషించడం సరికాదని వారన్నారు. తరువాత జరగనున్న సమావేశంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, దీనిపై జరిగిన అవినీతి పై చర్చించాలని నిర్ణయించారు.



భవన నిర్మాణ కార్మికుడు మృతి.. సిఐటియు నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి



వెంకటేశ్వర్లు

సత్తెనపల్లి పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మి కుడు, పెయింటింగ్ మేస్త్రి గౌతుగట్ల వెంకటేశ్వర్లు (58) అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక సం ఘం బజారులో నివాసముంటున్న వెంకటేశ్వర్లు పెయింటింగ్ మేస్త్రిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వెంకటేశ్వర్లు గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడు తున్నాడు. గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్ప త్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్ర వారం మధ్యాహ్నం మృతి చెందాడు. వెంకటేశ్వర్లు మృత దేహాన్ని పట్టణంలోని ఆయన స్వగృహానికి తర లిం చారు. శనివారం ఉదయం ఈ విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అవ్వారు ప్రసాద్ రావు, ఆయన తోటి కార్మికులు వెంకటేశ్వర్లు, భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు అంత్యక్రియలు శనివారం సాయంత్రం ఆయన స్వగహం నుండి జరిగాయి. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు నూర్ భాషా సైదులు, పట్టణ కమిటీ సభ్యులు శ్రీను కె కుమార్ రాయుడు మల్లయ్య, జయ పాల్గొన్నారు.







నరసరావుపేటలో 24 గంటల దీక్షలను ప్రారంభింప చేస్తున్న గుంటూరు మల్లీశ్వరి, సిలార్ మసూద్, మెటిల్డా దేవి, అంగన్వాడీలకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివ రామకృష్ణ, ఎస్మా ప్రయోగానికి నిరసనగా మాచరకలో జిఒ ప్రతులను దహనం చేస్తుననఅంగన్‌వాడీలు, మాట్లాడుతున్న ఆంజనేయులు నాయక్

హామీలు అమలు చేయకుండా బెదిరింపులా!

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్బంధాలు బెదిరింపులు ఎందుకని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట స్థానిక గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్ లో అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 26వ రోజు చేరుకుంది. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం 24 గంటలు నిరసన దీక్షలు



చేపట్టినట్లు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి మెటిల్డా దేవి తెలిపారు. ఈ దీక్షలను యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి పూల మాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ బెదిరింపులతో కాకుండా న్యాయబద్ధంగా వ్యవహరించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, యూనియన్ నాయకులతో చర్చించాలని సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని



హెచ్చరించారు. చలిగాలు ఒకవైపు దోమలతో అర్ధరాత్రి మహిళలు 24 గంటలు నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్వాడీలకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణలో రూ 18 వేలు వేతనం ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారని, అదే జరిగితే మరో ఉద్యమానికి అంగన్వాడీల సిద్ధం కావాలని, సిఐటియు సంఘీభావం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 2 ప్రతులను సమ్మె శిబిరం వద్ద, ఆర్డిఓ కార్యాలయం ఎదుట రోడ్డుపై దగ్ధం చేశారు. గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ ప్రధాన డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా సమ్మెను విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రభు త్వం దిగివచ్చి డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగించాలని, ప్రజాశక్తి పరంగా అంగన్వాడీలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ప్రజాశక్తి పల్నాడు జిల్లా విలేకరుల నుండి సేకరించిన నిధిని అంగన్వాడీలకు పల్నాడు ఇంచార్జ్ ఎన్ కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిలార్ మసూద్, యూనియన్ నాయకులు శోభారాణి, నిర్మల, కవిత , మాధవి, సాయి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

జిఒ 2 ద్వారా ఎస్మాతో దాడికి దిగిందని, ప్రభుత్వాన్ని నడిపించే పార్టీకి ఓటుతో తాము కూడా బుద్ధిచెబుతామని పల్నాడు జిల్లా సిఐటియు నాయకులు ఆంజనేయులు నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎస్మా ప్రయోగానికి నిరసనగా జిఓ పేపర్లను దగ్ధం చేశారు. అనంతరం ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ. ఎస్మా ద్వారా బెదిరించటం కాదు, ఈ నెల 9న జైల్ భరో కార్యక్రమం చేపట్టి అంగన్‌వాడీలందరం పోలీసు స్టేషన్స్ వద్దకు వస్తామని అప్పుడు ఆరెస్టు చేయండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇం దిర, కాకర్ల పద్మావతి, కోటేశ్వరి, సుందర లీల, శారద, దుర్గా శివలక్ష్మీ, రుక్మిణి, జయ లక్ష్మీ, శివపార్వతీ, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక సురేష్ మహల్ రోడ్



అంగన్వాడి సమ్మె నిరాహార దీక్షలు చేశారు ముఖ్యఅతిథులుగా సిపిఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, ఇలాంటి వాటికి అంగన్వాడీ కార్యకర్తలు చాలా ఐక్యంగా తిప్పి కొట్టగలరని అన్నారు. అంగన్వాడి జిల్లా కోశాధికారి లక్ష్మీ ప్రసన్న మాట్లాడారు. సెక్టార్ లీడర్స్ మున్ని, కె విజయ, పి.ఉమాశంకరి, జి.పద్మ, పద్మ ,శ్రీదేవి, నాగజ్యోతి, నిర్మల, గాయత్రి తిరుమల దేవి నిరసన తెలిపారు.



ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక తాలూకా సెంటరులో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ సందర్శించి వారి పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తాలూకా సెంటర్లో జీవో నెంబర్ రెండు కాపీలను అంగన్వాడీలు దహనం చేశారు. ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు గుజ్జర్లపూడి సుజాత, ఎం అహల్య, సెక్టార్ లీడర్స్ ధనలక్ష్మి, చాముండేశ్వరి, దుర్గాభవాని, అంజలి, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నరసరావుపేట లో చేపట్టిన 24 గంటల దీక్ష లకు సంఘీ భావంగా చిలకలూరిపేటలో శాఖ గ్రంథాలయం వద్ద గల శిబిరంలో పది మంది రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అనంతరం ర్యాలీ గా సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద జి.ఓ. 2 ప్రతులను దగ్ధం చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు జి. సావిత్రి,కె.రమాదేవి, ఎ.పద్మ, సిఐటియు చిలకలూరిపేట మండల కన్వీనర్ పేరు బోయిన వెంకటేశ్వర్లు, ఎం.విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు వినూత్న నిరసన చేపట్టారు. అనంతరం ఎస్మా జీవో 2 ప్రతులను దగ్ధం చేసి, నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు, సిఐటియు నాయకులు బి.సూరిబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-క్రోసూరు

అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ రెండును క్రోసూరు లోని అంగన్వాడీల సమ్మె శిబిరం వద్ద దగ్ధం చేశారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు జి.రవిబాబు రవి బాబు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక బంగ్లా సెంటర్ నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిడిపిఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. జీవో నెంబర్ రెండును రద్దు చేయాలని జీవో కాపీలను దగ్ధం చేశారు. అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు షేక్ హాజర,శాంతమని . సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, అంగన్వాడి కార్యకర్తలు కవిత, బుజ్జి , సుజాత , శివరంజని , పద్మ , జయశ్రీ,పీ ర్మాబీ,ఆశ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

అంగన్ వాడీ ల సమ్మెకు మద్దతు గా కౌలురైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడారు. సమ్మెను నిషేదిస్తూ చట్టాలను తీసుకు రావడం దుర్మార్గమైందని అన్నారు. అంగన్ వాడీ వర్కర్స్ పరి మళ, అరుణ , రాణి , మారుతి , మానస , సుస్మిత, రజని పాల్గొన్నారు.

ఎస్మాపై ఎగసిన నిరసన

జీవో 2 ప్రతులు దహనం



గుంటూరులో భారీ నిరసన ర్యాలీలో వై నేతాజీ



తెనాలి, పొన్నూరులో సమ్మె శిబిరాల వద్ద జీవో 2కాపీ ప్రతులు దహనం చేస్తున్న అంగన్వాడీలు, నాయకులు


పెదనందిపాడులో సోది చెప్పించుకుంటూ నిరసన


తాడేపల్లిలో మాట్లాడుతున్న దుర్గారావు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలపై ఎస్మాను ప్రయోగిస్తే భయపడేది లేదని అంగన్‌వాడీ నేతలు స్పష్టం చేశారు. ఎంత నిర్బంధం చేస్తే అంత పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం అవుతుందన్నారు. అంగన్‌వాడీల సమ్మె 26వ రోజు శనివారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరం నుండి నగరంపాలెం వరకూ ఎస్మా జిఒ 2కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఎస్మా పరిధిలోకి రారని, అవసరం అయితే దీనిపై న్యాయపరంగానూ పోరాడతామన్నారు. గతంలో ఆర్టీసి, విద్యుత్ ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించారన్నారు. ఎస్మాకు భయపడేది లేదన్నారు. ప్రభుత్వం మొదటి నుండి ఎన్ని రకాలుగా భయపెట్టాలని చూసినా బెదరకపోవటంతో చివరి అస్త్రంగా ఎస్మాను ప్రయోగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా, నగర ప్రధాన కార్యదర్శులు పి.దీప్తి మనోజ, టి.రాధ యూనియన్ నగర అధ్యక్షురాలు చిన్న వెంకాయమ్మ తదితరులు ప్రసంగించారు. ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-మంగళగిరి

అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ రెండును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడి యూనియన్లు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో, గౌతమ్ బుద్ధ రోడ్డుపై మానవహారం, రాస్తారోకో, జీవో కాపీలను దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు, నాయకులు ఎం రవి, ఎస్ ఎస్ చెంగయ్య, బి వెంకటేశ్వర్లు, డి వెంకట రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ: తాడికొండ సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా నాయకులు ఎం భాగ్యరాజు సందర్శించి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక విఎస్ఆర్ కళాశాల ఎదురుగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మెకు సిఐటియు, సిపిఎం నాయకులు, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కె శివ శంకర్ రావు, రవీంద్ర, తదితరులు మద్దతు తెలిపారు. ఆయాలు, టీచర్స్ వినాయకుడి విగ్రహం వద్ద నుండి ప్రదర్శనగా మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద కు వచ్చి మానవ హారంగా ఏర్పడి జీవో కాపీలను తగులబెట్టారు. మున్సిపల్ కార్మికులు వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె బాబుప్రసాద్, యూనియన్ ఎవిఎన్ కుమారి ప్రసంగించారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ , ఫిరంగిపురం, కొల్లిపర

పొన్నూరు, ఫిరంగిపురం సమ్మె శిబిరాల వద్ద జీవో 2 కాపీలను దహనం చేశారు. సమ్మె శిబిరం వద్ద ఎస్మా కాపీలను దహనం చేశారు. కొల్లిపరలో అంగన్వాడీల సమ్మె శిబిరం కొనసాగింది.

ప్రజాశక్తి -మంగళగిరి : మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో అంగన్వాడీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కాగా అంగనవాడిలా సమ్మెపై అంగనవాడిల గురించి వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియా కన్వీనర్ వి అజయ్ కుమార్ అసభ్య పదజాలంతో పోస్ట్ పెట్టారు. దీనిపై శుక్రవారం అంగన్వాడీలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా అజయ్ కుమార్ శనివారం అంగన్వాడీల దీక్షా శిబిరం వద్దకు వచ్చి అంగన్వాడి మహిళలను క్షమించమని అడిగారు. ఇలాంటి పోస్టులు ఇక పెట్టనని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిఐటియు నాయకులు వి.వి జవహర్లాల్, వై కమలాకర్, టిడిపి నాయకులు మునగపాటి వెంకటేశ్వరరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : 'స్వామీ.. మిమ్మల్ని దేవుడిలా భావించి మా సమస్యలను తీర్చమని వేడుకుంటున్నాం.. అంటూ అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి శనివారం పూలమాలలు


తుళ్లూరులో

వేసి కొబ్బరికాయలు కొట్టారు. మా మొర ఆలకించమని వేడుకున్నారు.రాజధాని ప్రాంతం తుళ్లూరు లోని బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మె శిబిరంలో 'జగన్ కు వేడుకోలు' కార్యక్రమం అనంతరం సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్య రాజు మాట్లాడారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు మండలంలో అంగన్వాడీలు సోది చెప్పించుకుంటూ నిరసన లు తెలిపారు. ాార్యక్రమానికి సంఘ మండల అధ్యక్ష కార్యదర్శులు శివ పార్వతి. శ్రీదేవి నాయకత్వం వహించారు.

ప్రజాశక్తి - చేబ్రోలు: చేబ్రోలు లో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని వ్యతిరేకిస్తూ, ఎస్మా చట్ట జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 25 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు అకస్మాత్తుగా ఎస్మాని ఉపయోగించడం రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనం అని అన్నారు. తక్షణమే ఎస్మాని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మెనుద్దేశించి ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు వేముల దుర్గారావు మద్దతు తెలిపి ప్రసంగించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సరళ, సబితా, కిరణ్మయ్, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజాత, లక్ష్మి, శోభా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


కొల్లిపరలో


ఫిరంగిపురంలో


తాడికొండలో


మంగళగిరిలో అంగన్వాడీలకు క్షమాపణలు తెలుపుతున్న వైసిపి సోషల్‌మీడియా కన్వీనర్ వి అజయ్‌కుమార్

12వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ కార్మికుల సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి నజీర్ అహ్మద్, టిడిపి నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే ఎల్ఐసి ఉద్యోగుల సంఘం మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి వివికె.సురేష్ పాల్గొని మద్దతు తెలిపారు.ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా నగరాలను శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని అన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల సర్వీసులు క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం అవుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి

మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మాట తప్పారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తానని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇంతవరకు చేయలేదని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనం 26,000 ఇవ్వడం లేదని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతను చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు ఎం సూర్యారావు, సిఐటియు జిల్లా నాయకులు ఎం రవి, ఎస్ ఎస్ చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : పొన్నూరు పట్టణంలో ఎన్‌జి రంగా విగ్రహం వద్ద మున్సిపల్ కార్మికులు సమ్మె శిబిరంలో కాగితాలు తింటూ నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు ఎన్ రమేష్‌బాబు, యూనియన్ నాయకులు మంగమ్మ, భూషమ్మ ప్రసంగించారు.

ప్రజాశక్తి తెనాలి : మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె శనివారం 12వ రోజుకు చేరింది. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేకపోవడంతో సమ్మెను కార్మికులు మరింత ఉధృతం చేశారు. మున్సిపల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి సిబ్బంది రాకపోకలను నియంత్రించారు. ప్రభుత్వానికివ్యతిరేకంగా నినాదాలు చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఎన్ని ఎత్తుగడలు వేసినా సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు.


మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన మున్సిపల్ వర్కర్లు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధాని లోని ఎర్రబాలెంలో శనివారం మున్సిపల్ కార్మికులు వంటా వార్పు తో తమ నిరసనను కొనసాగించారు. రోడ్డుపైనే భోజనాలు చేసి నిరసన తెలిపారు . ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ఎస్ చంగయ్య, ఎం రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరిస్తానని మాట ఇచ్చి ,తప్పిన వైసీపీ ప్రభుత్వానికి కార్మికులు తగిన గుణపాఠం చెప్పి తీరుతారని అన్నారు. మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచేందుకు డబ్బులు లేవని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని అన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు.కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టీ బాబు, ఓ రామారావు, ఆదిలక్ష్మి ,కె కోటేశ్వరి ఎం పార్వతి ఎన్ దివ్య,ఎం శివకోటి, ఎన్ కుమారి ఆంజనేయులు కే నాగేంద్రం మణి కుమారి పాల్గొన్నారు .


గుంటూరులో మద్దతు తెలిపి మాట్లాడుతున్న నజీర్ అహ్మద్


పొన్నూరులో నోటిలో గడ్డిపెట్టుకుని నిరసన


తెనాలిలో



లక్ష్య సాధన కోసం కృషి చేయండి

కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థినీవిద్యార్థులు కొత్త విషయాలు తెలుసు కోవాలనే తపనతో పాటు లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని కలెక్టర్ శివ శంకర్ తోలేటి అన్నారు. శనివారం స్థానిక నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్ హాలులో విద్యా శాఖ ఆధ్వర్యంలో సమ్మేటివ్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన 9 ,10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులతో 'డే విత్ కలెక్టర్ 'కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల అభిప్రాయాలపై కలెక్టర్ స్పందిస్తూ యూనియన్ పబ్లిక్ సర్వీసెస్‌పై అవగాహన కల్పించారు. తాను ఐఎఎస్ కావడానికి అప్పటి కలెక్టర్ నాగిరెడ్డి, సూత్రధారులు సినిమా ప్రభావం ఉందన్నారు. స్కూలులో నిర్వహించిన 'సమాజంపై సినిమా ప్రభావం' వ్యాస రచనలో ద్వితీయ స్థానం లో బహుమతిని అప్పటి కలెక్టర్ నాగిరెడ్డి చేతులమీదుగా తాను తీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరు శారీరక శ్రమ కలిగేలా పని, ఆటలు, మెదడుకు పదును పెట్టే చెస్, సుడోకు, వంటి ఆటలు జీవితంలో భాగంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిస్థితులను అవగాహన చేసుకొని తదనుగుణంగా మైండ్ సెట్ చేసుకోవాలని సూచించారు. 10 వ తరగతి తదుపరి చదువ వలసినన ఉన్నత చదువులపై అవగాహన కల్పించారు. ఏ ఏ కోర్సులకు ఎలా ముందుకు వెళ్ళాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి ఒక్కరిలో బలమైన సంకల్పం ఉండాలన్నారు. విద్యార్థుల అభిప్రాయాలను, లక్ష్యా లను లిఖిత పూర్వకంగా తీసుకొన్నారు. ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ కల్పశ్రీ, గురజాల రెవిన్యూ డివిజినల్ అధికారి రమణ కాంత్ ఉన్నత ఉద్యోగ సాధనలో వారి వారి స్వీయ అనుభాలను వివరించారు. ఈ సందర్భగా యన్.ఈ. సి. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడారు. తొలుత ఎ.పి.ట్రైబల్ స్కూల్ విద్యార్థిని జ్ఞాన దేప్తి వేదిక్ మ్యాట్స్ పై కలెక్టర్,పలువురు విద్యార్థులు సంధించిన సమస్యలను శీఘ్రగతిని సమాధానం తెలిపారు. శంకర భారతి పురం విద్యార్థినుల నృత్య ప్రదర్శన ఆలరించింది. జిల్లా విద్యా శాఖాధి కారి శ్యామ్యూల్, ఉప విద్యా శాఖాధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.



నవోదయ ఎంట్రన్స్ పరీక్ష మోడల్ గ్రాండ్ టెస్ట్

ప్రజాశక్తి-వినుకొండ

పట్టణం సిద్ధార్థ నగర్ లోని గీతమ్స్ హైస్కూల్ లో నవోదయ ఎంట్రన్స్ పరీక్ష మోడల్ గ్రాండ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్ర ప్రశ్నా పత్రాలను విడుదల చేసి విద్యార్థులకు అందజేశారు. వినుకొండ పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థిని విద్యార్థులు 170 మందికి పై చిలుకు ఈ పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు మొదటి బహుమతి: నిషిత్, రెండవ బహుమతి: అభిలాష్, మూడవ బహుమతి: సన్నీ శ్రీ, నాలుగో బహుమతి: జయశ్రీ, ఐదవ బహుమతి: భరత్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు.

మున్సిపల్ కార్యాలయం ముట్టడి

- కొనసాగుతున్న సమ్మె
- నరసరావుపేటలో బైటాయించిన కార్మికులు
- సత్తెనపల్లిలో అధికారుల అడ్డగింత



నరసరావుపేటలో

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా నరసరావుపేటలో మున్సిపల్ కార్మికులు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె శనివారానికి 12వ రోజుకు చేరుకుంది. నిరసనలో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలియజేశారు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని తమ సమ్మెకు సహకరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. మున్సిపల్ కార్మికులు ప్రధానంగా కోరుతున్నటువంటి డిమాండ్లు అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పర్మినెంట్, రిటైర్మెంట్ తర్వాత బెనిఫిట్స్, గ్రాట్యూటీ, డ్రైవర్లకి రిస్క్, హెల్త్ అలవెన్స్ లాంటి డిమాండ్లను వెంటనే అమలు పరచాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు. మునిసిపల్ కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్లు సాధించుకునే అంత వరకు సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు. శనివారం జరిగిన మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ.సాల్మన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సిలార్ మసూద్, నరసరావుపేట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు టి. మల్లయ్య, నరసరావుపేట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి డి యోహాను నాయకత్వం వహించారు. మున్సిపల్ కార్మికులు నవీన్, జయరాజు, సాల్మన్, శేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్మికులంతా ఉదయం 10 గంటలకల్లా కార్యాలయాన్ని ముట్టడించారు. విధులకు హాజరవుతున్న అధికారులను లోపలికి వెళ్ళనీయకుండా గేటు వద్దే కార్మికులు అడ్డుకున్నారు. ముట్టడి కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. ఇంతలో పట్టణ పోలీసులు వచ్చి మున్సిపల్ కార్యాలయంలో మంత్రి కార్యక్రమం ఉంది ముట్టడి కార్యక్రమాన్ని విరమించమని కోరారు. అయినా మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారమయ్యే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. కార్యాలయం మెయిన్ గేటు ముందు కార్మికులంతా బైటాయించారు. దీంతో పట్టణ పోలీసులు కార్మికులను ఒక్కొక్కరిని బలవంతంగా లాక్కెళ్లి అరెస్టు చేసి జీపుకెక్కించి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్మికులకు అండగా ఉన్న సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, సిఐటియు పట్టణ నాయకులు జడ రాజ్ కుమార్, మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) సత్తెనపల్లి అధ్యక్షులు చింతకుంట్ల పెద వెంకయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, మేడి సత్యవతి లతోపాటు మొత్తం 30 మంది కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన సిఐటియు నాయకులను వెంటనే విడుదల చేయాలని మిగతా మున్సిపల్ కార్మికులు పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. దీంతో సాయంత్రానికి అరెస్టు చేసిన సిఐటియు నాయకులను మున్సిపల్ కార్మికులను వ్యక్తిగత పూచీకత్తుపై పట్టణ పోలీసులు విడుదల చేశారు.



దాచేపల్లిలో కాగడాల ప్రదర్శన



వినుకొండలో



ప్రజాశక్తి-దాచేపల్లి

స్థానిక లైబ్రరీ సెంటర్ నుండి బంగ్లా సెంటర్ వరకు మున్సిపల్ కార్మికులు కాగడాల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని నినాదాలు చేశారు. సమ్మెలో ఉన్న కార్మికుల ఇళ్ల దగ్గరికి వెళ్లి బెదిరింపులు గురి చేస్తున్నారని కార్మికులు అన్నారు. కార్మికులను బెదిరింపులకు గురి చేస్తే మీ అవినీతి చిట్టాలు మొత్తం బయట పెడతామని కార్మిక నాయకులు హెచ్చరించారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళ్ల మున్సిపల్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కనీసం వేతనం రూ.26, 000 ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 8వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు మార్తమ్మ , వీరమ్మ,అనంతలక్ష్మి, సుజాత ,దేవరకొండ లక్ష్మి, మల్లేశ్వరి ,తమ్మిశెట్టి పద్మ ,శ్యాంకోటి ,కొండలు, రామారావు,బ్రహ్మయ్య, సురేష్, గుంటి నాగేశ్వరరావు ,హరి, ఇంజనీరింగ్ కార్మికులు, రమేష్, సుభాని, శ్రీను,పూర్ణ, రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వినుకొండ

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన వారిలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఉలవలపూడి రాము, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, యూనియన్ ఉపాధ్యక్షులు బూదాల చిన్న సోమవరపు దావీదు ఉన్నారు. దీక్షా శిబిరంలో యూనియన్ నేతలు సంపెంగుల రాజు, శామంతపూడి సాయిబాబు, కంచర్ల కోటేశ్వరరావు, ఏసు పాదం, పచ్చి గొర్ల ఏసు, వేముల శ్రీనివాసరావు నంబూరు దేవయ్య బత్తుల నాగేశ్వరరావు, సంపెంగుల మోషే, సంపెంగుల జాను, ఇశ్రాయేలు, పోలయ్య, షేక్ లాల్ బాషా, వల్లెపు కోటయ్య, అక్కయ్య, మరియ బాబు, నాగరాణి, మార్తమ్మ, బక్క కొండమ్మ, గురమ్మ, దేవమ్మ, కుమారి, మోహిని, వెంకట రమణ, రాయేలమ్మ, చిన్న మరియమ్మ, మాట నాగరాణి, యేసు రత్నం, ఇశ్రాయేలు, అల్లూరయ్య, రామకోటేశ్వరరావు, పల్లె ఏసోబు పాల్గొన్నారు.



పిడుగురాళ్లలో

ప్రజాశక్తి-మాచర్ల

సిఐటియు, ఎఐటియుసి, సిటియుల ఆధ్వర్యంలో కార్మికులు చేస్తున్న కొనసాగుతోంది. కార్మికులతో చర్చించి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, పేద కార్మికుల పట్ల ప్రభుత్వం పట్టుదలకు పోవటం సరైన చర్య కాదని కార్మిక సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్, సిటియు నాయకులు అబ్రహం లింకన్, ఏఐటియుసి నాయకులు బాబు రావు, యూనియన్ నాయకులు కొమెర రమణ, అనసూయ, బత్తుల చిన్నమ్మాయి, లక్ష్మీదేవి, దేవళ్ళ రమణ, ఇసాకు, ఆంజమ్మ, మల్లమ్మ, సుబ్బారావు, దేవళ్ళ వెంకటేశ్వర్లు, కోటేశ్వరి పాల్గొన్నారు.



మాచర్లలో

దుష్ప్రచారాలు నమ్మవద్దు

మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని నేనే : గంజి చిరంజీవి

ప్రజాశక్తి - మంగళగిరి

సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని వైఎస్సార్సీపి మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ గంజి చిరంజీవి అన్నారు. శనివారం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కథనాలపై పలువురు విలేకరులు చిరంజీవిని ప్రశ్నించగా ఆయన పై విధంగా స్పందించారు. దుష్ప్రచారాలను తేలికగా కొట్టి పారేసిన ఆయన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేనేత వర్గానికి చెందిన తనకు మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని అన్నారు. ఇది ఓర్వలేని కొందరు స్వార్థ రాజకీయాల కోసం చేసే విష ప్రచారాలను నమ్మొద్దని హితవు పలికారు. 2024 వైసీపీ మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిని తానే అని చెప్పారు. తమలో ఏ విధమైన విభేదాలు లేవని ఏకతాటిపై అందరం సమన్వయంతో ఉన్నామని స్పష్టం చేశారు.

స్థిరాస్తి హక్కు చట్టం ప్రజలకు నష్టం : హైకోర్టు న్యాయవాది రాజారాం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన స్థిరాస్తి హక్కు చట్టం -23 ఎంతో వివాదాస్పదమైనదని దానివల్ల ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుందని హైకోర్టు న్యాయవాది ఎం.వి రాజారాం అన్నారు . శనివారం స్థానిక బాలానంద కేంద్రంలో స్థిరాస్తి హక్కు చట్టం ప్రజలకు వరమా, శాపమా? అనే అంశంపై రాజ్యాంగ చర్చా వేదిక నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సభకు రాజ్యాంగ చర్చావేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ అధ్యక్షత వహించారు. రాజారాం ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈ చట్టంలో, వివాదాల పరిష్కారానికి హైకోర్టు కిందిస్థాయి కోర్టుల కెళ్లే అవకాశాన్ని ఇవ్వకపోవడం, రెవెన్యూ సిబ్బంది అన్ని టైటిల్స్ వ్యవహారాలు చూడడం ఎంత మాత్రం మంచిది కాదన్నారు. ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించుకొని ప్రజల స్థిరస్తులకు భద్రత కల్పించాలని ఆయన కోరారు. సభలో పాల్గొన్న మరో హైకోర్టు న్యాయవాది ఎస్ ఆర్.శంకు మాట్లాడుతూ. స్థిరాస్తి హక్కు చట్టం ఎంతో ప్రాధాన్యత గలదని కంప్యూటర్ లో ఫీడ్ చేసేటప్పుడు ఏమాత్రం అవకతవకులు జరిగినా యజమాని హక్కుకు భంగం ఏర్పడుతుందన్నారు. ఇలాటి చట్టాలు కఠినంగా ఉండాలన్నారు. సభలో పాల్గొన్న హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కే . జి.శంకర్ మాట్లాడుతూ ఇది న్యాయవాదులకు మాత్రమే సమస్య కాదని ప్రజలందరి సమస్య అన్నారు ఈ సమస్య రెవెన్యూ అధికారులు మాత్రమే పరిష్కరించలేరన్నారు. ఈ చట్టం విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ మాట్లాడుతూ ప్రజల్లో ఈ చట్టంపై అవగాహన కలిగించాలనే లక్ష్యంతోనే ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ స్థిరాస్తి హక్కు చట్టంపై ప్రజలు దష్టి సారించాలన్నారు. సమావేశంలో రాజ్యాంగ చర్చా వేదిక గౌరవ అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ,సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి సేవకుమార్, సభ్యులు జొన్నలగడ్డ రామారావు ,కె రాజన్ బాబు క కొండా శివరామిరెడ్డి సత్యనారాయణ , కందిమళ్ళ శివప్రసాద్ , వల్లూరి సదాశివరావు, పి. రమేష్ ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.



రాజకుమారి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న శివాజి తదితరులు రాజకుమారి (ఫైల్)

అంగన్వాడీ టీచర్ నారా రాజకుమారి కన్నుమూత

సిపిఎం, టిడిపి నేతలు ఘన నివాళి

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ నారా రాజకుమారి (49) అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఆమె మృతదేహానికి సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజి, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రం, అంగన్వాడీలు, ఆయాలు నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలు రాజకుమారికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. శనివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.



'ఆడుదాం ఆంధ్ర' ముగింపు వేడుకలు

ప్రజాశక్తి -తెనాలి

యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలు సచివాలయం స్థాయిలో ముగిశాయి. స్థానిక ఎఎస్ఎన్ ఇండోర్ స్టేడియంలో శనివారం ముగింపు వేడుకలను నిర్వహించారు. వేడుకలలో ముఖ్యఅతిథిగా ఛైర్ పర్సన్ తాడిబోయిన రాధిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయం స్థాయిలో విజేతలకు అభినందనలు తెలిపారు. వారంతా నియోజకవర్గం, అలాగే జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్ పోటీలను సమర్ధవంతంగా నిర్వహించిన పిఈటిలు, కోచ్లను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఆడుదాం ఆంధ్ర నోడల్ ఆఫీసర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి

ఎంపియుపి పాఠశాల ప్రారంభించిన ఎంపి నందిగం సురేష్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతం, మండలం లోని తాళ్ళాయపాలెం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని బాపట్ల ఎంపి నందిగం సురేష్ శనివారం ప్రారంభించారు. అరసవిల్లి అరవింద్ ఛారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఎంపి యుపి స్కూల్ భవనం నిర్మాణం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి సురేష్ మాట్లాడారు. అరవింద ట్రస్ట్ నిర్వాహకులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని చెప్పారు. పేదలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తోందని చెప్పారు. ట్రస్ట్ కోశాధికారి అరసవిల్లి రమేష్ మాట్లాడుతు విద్యను మించిన ధనం ఉండదని, విద్య ఉంటే మనిషి ఉన్నత శిఖరాలను అందు కోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ జి కోటేశ్వరరావు, ఎంపిడివో శివన్నారా యణ, మేకతోటి దయాసాగర్, నందిగం బేబీ లత, ట్రస్ట్ సెక్రటరి అరసవిల్లి పద్మావతి దేవి, సౌజన్య, రాసంశెట్టి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంపి సురేష్

ఎన్నికల్లో కలిసికట్టుగా టిడిపి, జనసేన

ప్రజాశక్తి-తాడికొండ

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలు కలిసి కట్టుగా పనిచేస్తాయని మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం తాడికొండ గ్రామంలోని టిడిపి కార్యాలయంలో ఇరు పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రజలలో మార్పు మొదలైందని జగన్ మోహన్‌రెడ్డి చేసే అక్రమాలు, దౌర్జన్యాలకు సొంత పార్టీ నేతలే అసహనం వ్యక్తం చేస్తు న్నారని అన్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలుసుకున్న జగన్ ఎమ్మెల్యేలను మారుస్తూ ప్రజలలో సానుభూతి ఓట్లను పొందాలని ప్రయత్నించడం హాస్యాస్పదం అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ప్రసన్న కుమార్, జనసేన మండల అధ్యక్షుడు గులకవరపు నరేష్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి మధుసూదనరావు, పాల్గొన్నారు.

షర్మిల రాకపై హర్షం

ప్రజాశక్తి - తుళ్లూరు

కాంగ్రెస్ పార్టీ లోకి వైఎస్ షర్మిల రావడం పై ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం కో ఆర్డినేటర్ మెండెం కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన తుళ్ళూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై షర్మిలతో పాటు కలిసి పని చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్టార్టప్‌ల ద్వారా యువత ఎదగాలి

కెఎల్‌డీమ్డ్ వర్సిటీలో ప్రాంతీయ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : యువత ఉద్యోగాల కోసం విదేశాలు వెళ్లడం ఒకప్పటి మాటని, ఇప్పుడు మన దేశంలో పెరిగిన స్టార్టఫ్ ల ద్వారా యువత పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకుంటుందని ఎపి రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్ అన్నారు. శనివారం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఆర్ అండ్ డి థియేటర్ లో నిర్వహించిన ఇన్నోవేటివ్ భారత్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ విజయవాడ ప్రాంతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన పరిశ్రమల వ్యవస్థాపకులనుద్దేశించి ప్రసంగించారు. గత నాలుగేళ్లతో పోలిస్తే భారత్ లో స్టార్టఫ్ ల సంఖ్య గణనీయంగా పెరింగిందన్నారు. 2019లో 400 స్టార్టప్ లు ఉండగా అవి 2023 నాటికి ఒక లక్షా ఇరవై వేలకు చేరుకోవడం సంతోషకరమన్నారు. కేంద్ర నూతన ఆవిష్కరణల విద్యా విభాగ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దీపన్ సాహూ, ఎఐసిటి అసిస్టెంట్ డైరెక్టర్ కె. సుబ్బారావు, ఎఐసిటి సలహాదారు డాక్టర్ రాఘబ్ దాష్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం కేంద్ర నూతన ఆవిష్కరణల విద్యా విభాగ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దీపన్ సాహూ మాట్లాడుతూ స్టార్టప్‌ల సదస్సు లు నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశానికి ముఖ ద్వారంగా ఉందన్నారు. అటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలతో పాటు తెలంగాణా వారికి ఎంతో అనుకూలంగా ఉందన్నారు. అనంతరం వారు వర్శిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఆవిష్కరణల స్టాళ్లను ఆయన పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. దేశంలో నూతన ఆవిష్కరణలు పెరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కెఎల్ వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ మాట్లాడుతూ ఐఐసి విజయవాడ ప్రాంతీయ సదస్సుకు దేశ వ్యాప్తంగా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. వ్యవసాయ మోటార్లు కాలిపోకుండా రక్షణ వ్యవస్థను రూపొందించిన బంటుమిల్లి విద్యార్థి వంకా లోకేష్, ఇంటిలోనే 35రకాల కూరగాయలు పెంచుకోవడానికి అనుకూలంగా మల్టీ ఫెక్స్ గార్డెనింగ్ పరికరాన్ని తయారు చేసిన తిరుపతికి చెందిన అరుణ్‌బాబును అభినందించారు.



నూతన స్టార్టఫ్ లను పరిశీలిస్తున్న ఎపి రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్

శ్రీనిధి డెవలపర్స్, ఫార్చ్యున్ హోమ్స్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో శ్రీనిధి డెవలపర్స్, శ్రీ ఫార్చ్యూన్ హోమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నిర్మల్ కుమార్, ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ కమిషనర్ మనీష్ కుమార్ సింగ్, ముఖ్య అతిథులుగా హాజరై శ్రీనిధి డెవలపర్స్ ఫార్చ్యూన్ హోమ్స్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో శ్రీనిధి డెవలపర్స్, ఫార్చ్యూన్ హోమ్స్ అభివృద్ధి పయనంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. శ్రీనిధి డెవలపర్స్, ఫార్చ్యూన్ హోమ్స్ ప్రతినిధి కొండా ప్రతాప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా నిర్మాణ రంగంలో కస్టమర్స్ అభిరుచి మేరకు, ఎంతో నాణ్యతగా, అత్యాధునిక రాజీలేని నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రస్తుతం 40 ఫ్లాట్స్‌లో 30 డబుల్ బెడ్ రూమ్స్, 10 ట్రిబుల్ బెడ్రూమ్స్ సకల సౌకర్యాలతో, అత్యాధునిక పద్ధతుల్లో నిర్మించామని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు ప్రజలకు అందుబాటు ధరలలో నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనిధి డెవలపర్స్, శ్రీ ఫార్చ్యూన్ హోమ్ ప్రతినిధులు దంటు కోటిరెడ్డి, కొండా వేణు సందీప్ రెడ్డి, ఆరుమల్ల వినయ్ కుమార్ రెడ్డి,తమ్మా అనిల్ రెడ్డి పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంటిఎంసి కమిషనర్ నిర్మల్ కుమార్ తదితరులు

రోడ్లు మరమ్మతులపై ఏకాభిప్రాయం

ప్రజాశక్తి-దుగ్గిరాల

అధ్వానంగా ఉన్న రోడ్ల విషయంలో అధికార ప్రతిపక్ష సభ్యులు ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసిన సంఘటన మండల సర్వసభ్య సమావేశంలో జరిగినది. ఎంపీపీ దానబోయిన సంతోష రూప వాణి అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో జనసేన పార్టీకి చెందిన మండల ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి చైతన్య దుగ్గిరాల ఈమని గ్రామాల మధ్య రోడ్డు అద్వాన్నంగా ఉన్నదని కనీస మరమ్మతులకు కూడా నోచుకోవటం లేదని విమర్శను లేవనెత్తారు. దీనికి ప్రతిపక్ష టిడిపి సభ్యులతో పాటు అధికార వైఎస్సార్ సీపీకి చెందిన సభ్యులు కూడా ఏకీభవించారు. సర్వసభ్య సమావేశంలో ఇరుపక్షాలు ఒక సమస్యపై ఏకీభవించడం ఇదే మొదటిసారి. అంతకుముందు సమావేశంలో తుమ్మపూడి ఎంపీటీసీ వాసిరెడ్డి పద్మ చిలువూరు తుమ్మపూడి గ్రామాల పరిధిలో హైస్కూల్ ఏర్పాటు గురించి ప్రశ్నించగా స్థల సేకరణ సమస్యగా మారిందని అధికారులు సమాధానం ఇచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ ఈ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను వచ్చే సమావేశం నాటికి అధికారులు పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మేకతోటి అరుణ, యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, తహసిల్దార్ కే మల్లేశ్వరి, ఎంపీడీవో డి వీరయ్య, హౌసింగ్ ఏఈ ఏపీ ఎం మహాలక్ష్మి సర్పంచులు పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, కొరిటాల సురేష్ , విశ్వనాథపల్లి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ నగరాల్లో జిఎంసికి జాతీయ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ స్వచ్ఛ సర్వేక్షణ్-2023కు ప్రకటించిన స్వచ్ఛ నగరాల విభాగంలో జిఎంసి జాతీయ స్థాయి అవార్డు సాధించడం గర్వకారణమని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో గుంటూరు నగరానికి స్వచ్ఛ నగరాల విభాగంలో అవార్డ్ వచ్చిందని, ఈ నెల 11 న డిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంక్ లను అందిస్తారని మేయర్, కమిషనర్ తెలిపారు. ఈ అవార్డు రావటానికి గుంటూరు నగర ప్రజల సహకారం, సిబ్బంది పనితీరు ఎంతో ఉపయోగపడిందన్నారు.

మ్యాక్సి విజన్ నేత్ర వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు


హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న జిఎస్‌కె వేలు, తదితరులు

స్థానిక పట్టాభిపురంలో మ్యాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాల 46వ బ్రాంచి సేవలు శనివారం ప్రారంభం అయ్యాయి. ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ ఎఎవి.రామలింగారెడ్డి భాగస్వామ్యంతో ఈ సెంటర్ ప్రారంభించినట్లు మ్యాక్సివిజన్ ప్రమోటర్, చైర్మన్ జిఎస్‌కె వేలు తెలిపారు. ఈ సందర్భంగా జిఎస్‌కె వేలు మాట్లాడుతూ డాక్టర్ రామలింగారెడ్డి భాగస్వామ్యం ఆధునికమైన నేత్ర చికిత్స సేవలు అందించటానికి తోడ్పతుందని అన్నారు. రాష్ట్రం అంతటా అత్యున్నత నేత్ర వైద్య సేవలు విస్తరించటానికి ఈ కలయిక సహకరిస్తుందని అన్నారు. మాక్సి విజన్ నేత్ర వైద్యశాల సిఇఒ సుధీర్.విఎస్.మాట్లాడుతూ మాచర్ల, గుంటూరులో విస్తరణకు చాలా సంతోషిస్తున్నామని, మా బృందానికి ఎంతో అనుభవాన్ని డాక్టర్ రామలింగారెడ్డి అందించారన్నారు. సంస్థ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ మాక్సి విజన్‌కు ఎపి, తెలంగాణ, తమిళనాడు, గుజరాత్, కేరళలో ఆరుగురు భాగస్వాముల్ని కలిగి ఉన్నట్లు చెప్పారు. మాక్సివిజన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎఎవి రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈ సహకారం వల్ల మాక్సివిజన్ ఆధునిక వనరులతో స్థానిక నైపుణ్యం జోడించి, ఈ ప్రాంత ప్రజలకు నేత్ర సంరక్షణ సేవలు అభివృద్ధి చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ వైద్యులు డాక్గర్ రాఘవ శర్మ, డాక్టర్ విజయ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులతో భాష్యం రామకృష్ణ

భాష్యంలో ముందస్తు సంక్రాంతి

ప్రజాశక్తి-గుంటూరు

చిన్న వయసు నుండే తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక చంద్రమౌళి నగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను సంక్రాంతి పండుగ ప్రతిబింబిస్తుందని చెప్పారు. చిన్న వయస్సులోనే విద్యార్థులకు సంస్కృతి గురించి నేర్పించటం ద్వారా వారిలో ఉన్నతమైన విలువలు పెంపొందుతాయని, ఆదిశగా భాష్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం రామకృష్ణ చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. భోగిమంట వేసి, సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. చిన్నారులు హరిదాసుల వేషధారణతో కనువిందు చేశారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

పెదరావూరులో జగజ్జీవన్‌రామ్ బయోపిక్ షూటింగ్


నటి సుధకు సూచనలిస్తున్న దర్శకుడు దిలీప్ రాజా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అనుపమ ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ బయోపిక్ "బాబూజి" సినిమా షూటింగ్ శనివారం పెదరావురులో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ స్వగ్రామమైన బీహార్ చాంద్వా గ్రామంలో జరిగిన ఒక సన్నివేశాన్ని ప్రస్తుతం పెదరావూరు గ్రామంలో చిత్రీకరిస్తున్నట్లుగా తెలిపారు. వందేళ్ల క్రితం జరిగిన యదార్ధ జీవితకథ కావడంతో చిత్రీకరణ కష్టంగా ఉంటుందన్నారు. ఆనాటి వాతావరణానికి అనుగుణంగా విశాఖ సాగరతీరం సమీపంలోని ఎర్రమట్టి దిబ్బల్లో కళాదర్శకుడు అన్సారీ సెట్ రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం రెండో షెడ్యూల్ షూటింగ్ జరుగుతుందని మిగిలిన రెండు షెడ్యూల్స్ చిత్రీకరణ నాలుగు నెలల్లో పూర్తిచేస్తామన్నారు. జగజ్జీవన్ రామ్ తో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లకు ఉన్న సంబంధాలను ఇప్పటికే చిత్రీకరించినట్లు తెలిపారు. సీనియర్ సినీ నటి సుధ ప్రత్యేక పాత్ర పోషించారన్నారు. జగజ్జీవన్ రామ్ పాత్రలో మిలటరీ ప్రసాద్, ఆయన కుమార్తె మీరా కుమారి గా సీనియర్ నటి తాళ్లూరి రామేశ్వరి, లాల్ బహదూర్ శాస్త్రి పాత్రలో ఉత్తర ప్రదేశ్ నటుడు అమీర్ చోద్రి, గాంధీ పాత్రలో కెఆర్డి షెట్టి నటిస్తున్నట్లు తెలిపారు. ముంబయి నటి కావ్యకీర్తి, పూజా కతారి, సుజాత, భాను మున్నంగి, చదలవాడ హరిబాబు ఈ షెడ్యూల్లో నటిస్తున్నారని తెలిపారు.

లబ్దిదారులకు టిడ్కో గృహాలు అందజేత



లబ్దిదారులకు తాళాలూ అందిస్తున్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు

పేద,మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అర్హత ఉన్న వారికి ఇంటి స్థలాలతో పాటు, పీఎంఏవై(యు) జగనన్న నగర్ హౌసింగ్ పథకం గృహ సముదాయంలో నిర్మించిన ప్లాట్లను పంపిణీ చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం అడవి తక్కెళ్ళపాడులో టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన ప్రధాన మంత్రి అవాస్ యోజన (అర్బన్) జగనన్న నగర్ హౌసింగ్ పథకంలోని గృహ సముదాయంలో ప్లాట్లను లబ్దిదారులకు కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, నగర కమిషనర్ కీర్తి చేకూరి, టిడ్కో కార్పోరేషన్ చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పంపిణీ చేశారు. తొలుత గృహ సముదాయాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తెనాలి, పొన్నూరు, మంగళగిరి, సీఆర్డీఏ పరిధిలోని టిడ్కో గృహ సముదాయంలో 18,448 ప్లాట్‌లు ఇప్పటికే పూర్తి స్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పించి పంపిణీ చేశామన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అడవితక్కెళ్ళపాడు, వెంగళాయపాలంలోని టిడ్కో గృహ సముదాయంలోని 7,472 ఇళ్ళను పంపిణీకి సిద్ధం చేయటం జరిగిందన్నారు. అడవితక్కెళ్ళపాడులో 4,192, వెంగళాయపాలెంలోని 1,888 మొత్తం 6,080 ఇళ్ళకు సంబంధించి మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ, మురుగునీరు శుద్ధి ప్లాంట్, రహదారులు తదితర మౌలిక సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించి లబ్దిదారులకు నేడు అందిస్తున్నామన్నారు. ఇక్కడ నివశించనున్న కుటుంబాలలోని దాదాపు 15,000 మంది జనభాకు అనుగుణంగా హెల్త్ సెంటరు, పాఠశాల, అంగన్ వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అప్పిరెడ్డి మాట్లాడుతూ టిడ్కో గృహాలలో 300 చదరపు గజాల ప్లాట్లకు సంబంధించి అడవితక్కెళ్ళపాడులో 2,256 , వెంగళాయపాలెంలోని 416 ప్లాట్ల నిర్మాణానికి అయిన పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరించి ఒక్క రూపాయి చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేసి లబ్దిదారులకు ఉచితంగా అందిస్తుందన్నారు. వీటితో పాటు 365, 430 చదరపు గజాల్లోని ప్లాట్‌లలో గత ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే లబ్దిదారు ముందుగా చెల్లించాల్సిన వాటాను 50 శాతం లబ్దిదారుల నుంచి వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏపి టిడ్కో చీఫ్ ఇంజనీరు గోపాలకష్ణారెడ్డి, డైరక్టర్లు రాఘవరావు, కానూరి నాగేశ్వరి, డిప్యూటీ మేయరు బాల వజ్రబాబు, కార్పోరేటర్ స్మిత పద్మజ పాల్గొన్నారు.

మలినేనిలో డిజైన్‌థింకింగ్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు



వ్లల్లడిగుంటలోని మలినేని మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో మేక్ స్కిల్డ్, ఐఇటిఇ స్టూడెంట్ ఫోరం ఆధ్వర్యంలో డిజైన్ థింకింగ్, క్రిటికల్ ఎనాలసిస్ అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రగ్మేటిక్ సిస్టమ్స్ సిఇఒ భరత్‌కుమార్‌రెడ్డి, రామ్ కల్కి హాజరయ్యారు. ప్రస్తుత ఆర్థిక మాంద్యం నేపథ్యంలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించటానికి సమస్య పరిష్కార నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు కార్యక్రమంలో కాలేజి చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ డి.విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన


నృత్య ప్రదర్శనలో భావన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

నాగార్జున సాంస్కృతిక కేంద్రం, నాగార్జున మ్యూజిక్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు భావన చిన్న వజ్జల కూచిపూడి నత్య ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన ఆహుతులను అలరించింది. వీరు అమెరికాలో విద్యను అభ్యసిస్తున్నారు. మృణాళిని సదానంద దగ్గర కూచిపూడి విద్యను అభ్యసించారు. ముఖ్యఅతిథిగా విజయవాడ డిప్యూటీ పోలీసు కమిషనర్ విశాల్ గున్నీ హాజరు అయ్యారు. భావన చిన్న వజ్రను అభినందించారు. చిన్న వయస్సులో కళలు, సాంస్కృతిక అంశాలపై పిల్లలకు అవగాహన


ప్రసంగిస్తున్న విశాల్ గున్నీ

కల్పించాలని విశాల్ గున్నీ కోరారు. గౌరవ అతిధిగా పద్మశ్రీ డాక్టర్ వై. నాయుడమ్మ హాజరయ్యారు. అయ్యారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షులు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేశారు. డాక్టర్ ఎం సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం శ్రీధర్ ప్రసం గించారు.



8న విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి-గుంటూరు : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 8వ తేదీన సూపర్నెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి పవన్ ,జి నాగరాజు, కోశాధికారి కే రాంబాబులు పిలుపునిచ్చారు. ఈమేరకు విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులైన షిఫ్ట్ ఆపరేటర్లు, స్టోర్ హమాలీలు, మీటర్ రీడర్స్, అన్నీ విభాగాలలో ఉన్నటువంటి కార్మికులందరూ నిరసనలో పాల్గొనాలని కోరారు. 8న నిరసనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం గుజ్జనగుండ్లలోని విద్యుత్ స్టోర్స్ వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో విల్సన్ ,భాష, కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీక్షణం

అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం సబబేనా?

అంగన్‌వాడీ కార్యకర్తల ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తోంది. ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించేందుకు శనివారం జి.వో జారీ చేసింది. ఎస్మా ప్రయోగించేందుకు వీరు ప్రభుత్వ ఉద్యోగులా?. వీరికి కనీస వేతనాలు అందుతున్నాయా? ఈ జీవో అమలుపై న్యాయస్థానంలో సవాల్ చేస్తే నిలబడుతుందా అన్న ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి. ప్రజలకు సంక్షేమం పేరుతో ఐదేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.3 లక్షలు కోట్లు ఖర్చుపెట్టామని చెబుతున్న వైసిపి ప్రభుత్వం అంగన్ వాడీ వర్కర్ల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా కొంత మేరకు అయినా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం వహించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమానవేతనం కింద రూ.26 వేలు ఇవ్వాలని అంగన్ వాడీలు కోరుతున్నారు. వైఎస్ పాదయాత్రలో 2019 ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ ఇచ్చిన హామీలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అంగన్ వాడీలు వేడుకున్నారు. తెలంగాణ కన్నా రూ.వెయ్యి ఎక్కువ ఇస్తానని చెప్పడం వల్లే అంగన్ వాడీలు వేతనాలు పెంచాలని రోడెక్కారు. తెలంగాణలోరూ.13,500 ఇస్తున్నారు. ఎపిలోరూ.11,500 ఇస్తున్నారు. సిఎంజగన్ చెప్పినట్టు తెలంగాణా కన్నా వెయ్యి అదనంగా ఇస్తే వెంటనే రూ.14,500 ఉండాలి. ఈ అంశంపై కూడా ప్రభుత్వం నుంచి సానుకూలత రాలేదు. 26 రోజులుగా సమ్మె నిరాటకంగా కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాలో ప్రతి మండలంలో అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు. ప్రధాన కేంద్రాల్లో ధర్నాలు, పికెటింగ్‌లు, ముట్టడి తదితర మార్గాల్లో ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ప్రభుత్వం రెండు సార్లు చర్చలకు పిలిచినా వారి డిమాండ్లపై సానుకూలత కన్పించలేదు. సమ్మె విరమిస్తే వేతనాల పెంపుపై సంక్రాంతి తరువాత నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించారు. అయినా వేతనాల పెంపు, గ్రాట్యూటీ రూ.5 లక్షలు ఇచ్చే అంశంపై స్పష్టమైన నిర్ణయం వెల్లడించాలని అంగన్ వాడీలు పట్టుదలగా ఉద్యమం కొనసాగిస్తున్నారు. దీంతో ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది. తొలుత జిల్లా కలెక్టర్ల ద్వారా వత్తిడి తెచ్చారు. అంగన్‌వాడీలు అంగీకరించకపోవడంతో అనూహ్యంగా అత్యవసర సర్వీసుపేరుతో ఎస్మా ప్రయోగిం చేందుకు జీవో 2 ఇచ్చారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా, సేవా ధృక్పధంతో గౌరవ వేతనంపై పనిచేస్తున్నారు. ఐదేళ్లుగా మార్కెట్‌లో ధరలు భారీగా పెరిగాయి. ప్రజల జీవన విధానాలు అస్త వ్యస్తంగా మారాయి. అంగన్ వాడీ కార్యకర్తలు కూడా అరకొర వేతనాలతో తమ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా వేతనం పెంచడం కనీస ధర్మం కాగా ఐదేళ్లకు ఒక్కసారి కూడాపెంచకపోవడం శోచనీయమని అంగన్ వాడీ వర్కర్లు వాపోతున్నారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, ఈ పరిణామం తమపార్టీకి నష్టమేనని వైసిపి నాయకులు తమ అంతర్గత సంభాషణల్లో అంగీకరిస్తున్నారు. ఇప్పటికే ప్రజా వ్యతిరేకత పెరిగిందని ఎమ్మెల్యేలను మారుస్తున్న సిఎం జగన్ ఇప్పుడు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మునిసిపల్ కార్మికుల ఉద్యమాలపై సామరస్య పూర్వకంగా వ్యవహరించి త్వరతిగతిన సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ పెద్దలు మొండిగా వ్యవహరిస్తు న్నారని ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

(ఎ.వి.డి.శర్మ)